# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

ఆదివారం 3డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 3, 2023

NIZAMABAD

పేజీలు : 8
PAGES




కామారెడ్డిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి జితేశ్ వీ పాటిల్

## నియోజకవర్గాల వారీగా రౌండ్లు

| నియోజకవర్గం | రౌండ్లు |
|---|---|
| ఆర్మూర్ | 16 రౌండ్లు |
| బాల్కొండ | 18 రౌండ్లు |
| బోధన్ | 18 రౌండ్లు |
| బాన్సువాడ | 19 రౌండ్లు |
| కామారెడ్డి | 19 రౌండ్లు |
| జుక్కల్ | 19 రౌండ్లు |
| ఎల్లారెడ్డి | 20 రౌండ్లు |
| నిజామాబాద్ అర్బన్ | 21 రౌండ్లు |
| నిజామాబాద్ రూరల్ | 21 రౌండ్లు |




కామారెడ్డిలోని కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లలో నిమగ్నమైన ఎన్నికల సిబ్బంది

- తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- నిజామాబాద్ పాలిటెక్నిక్ కాలేజీలో 6 అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు
- కామారెడ్డిలో మూడు నియోజకవర్గాల కౌంటింగ్
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన యంత్రాంగం
- తొలి ఫలితం వెల్లడయ్యేది ఆర్మూర్ సెగ్మెంట్‌లో..
- 19 రౌండ్లలో తేలనున్న కామారెడ్డి రిజల్ట్
- గెలుపుపై బీఆర్ఎస్ శ్రేణుల ధీమా

# నేడే ప్రజా తీర్పు



నిజామాబాద్‌లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎన్నికల అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు

లోపలి పేజీల్లో

**ఈవీఎంలలో నిక్షిప్తమైన** ప్రజా తీర్పు నేడు వెలువడనున్నది. గెలిచేదెవరో.. ఓడేదెవరో అన్నది తేలిపోనున్నది. సర్వత్రా నెలకొన్న ఉత్కంఠకు ఆదివారం మధ్యాహ్నం తర్వాత తెర పడనున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డిన అభ్యర్థుల భవితవ్యం ఏమిటో తెలిసిపోనున్నది. నవంబర్ 30న శాసనసభ ఎన్నికలను నిర్వహించిన ఈసీ.. ఆదివారం నాటి కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 9 నియోజకవర్గాలు ఉండగా నిజామాబాద్ అర్బన్, రూరల్, ఆర్మూర్, బోధన్, బాల్కొండ, బాన్సువాడ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ సెగ్మెంట్లకు సంబంధించిన ఓట్ల లెక్కింపును కామారెడ్డి ఎస్పీ కార్యాలయం పక్కనే ఉన్న స్ట్రాంగ్ రూమ్ వద్ద చేపట్ట నున్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, ఆ తర్వాత ఈవీఎంల లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌లో 14 టేబుళ్లపై కౌంటింగ్ నిర్వహిస్తారు. మరోవైపు బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని గులాబీ శ్రేణులు ధీమాతో ఉన్నాయి.

–నిజామాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)




### టాపెక్కిన ఓటర్లు

**ఓటు వేసేందుకు సొంతూళ్లకు** వచ్చిన వారు తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో బస్సులన్నీ రద్దీగా మారాయి. శనివారం పిట్లం బస్టాండ్‌కు ప్రయాణికులు పోటెత్తారు. సీట్లు లేక ఇలా బస్ టాప్ పైకెక్కి మరీ తమ గమ్యస్థానాలకు వెళ్లారు.

- పిట్లం, డిసెంబర్ 2

# క్షణ క్షణం.. నిఘా నేత్రం

- నిత్య పర్యవేక్షణ.. కేసుల ఛేదన
- నేరాల నియంత్రణపై పోలీసుశాఖ నజర్
- ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం



-వివరాలు 3 లో..